జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి బుధవారం 16 జూలై 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఏదో ఒకటి చేయాల్సిందే

- సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం
- సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోంది
- యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారు

# కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలి

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ
- రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించిన బాబు
- ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు
- వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నాం
- గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉంది



**దిల్లీ**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 40 నిమిషాలపాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా - మిగతా3లో



## చంద్రబాబు సర్కార్ మా భూములు లాక్కుంటుంది

- ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తోంది
- పచ్చని పంట పొలాలను లాక్కుంటే తమ పరిస్థితి ఏంటంటూ ఆవేదన
- రైతులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్..
- మీ పోరాటానికి అండగా ఉంటామంటూ భరోసా

**తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కరేడు గ్రామ రైతులు కలిశారు. చంద్రబాబు ప్రభుత్వం బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తోందంటూ ఫిర్యాదు చేశారు. పచ్చని పంట పొలాలను లాక్కుంటే తమ పరిస్థితి - మిగతా3లో



## ఆమెది ఆత్మహత్య కాదు.. భాజపా వ్యవస్థ చేసిన హత్య

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైంది
- 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది

## జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది



- ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయి
- 2020లో నేషనల్ హెల్త్ అర్బన్ 15వ ఫైనాన్స్ కమిషన్ కింద 520 యూపీహెచ్సీలు మంజూరు
- ప్రస్తుత యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించాం
- విశాఖకి 48 యూపీహెచ్ఎల్‌లు మంజూరయ్యాయి

**విశాఖపట్నం**


సీఎం చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ఏపీలో వైద్యరంగంలో సంస్కరణలు తెచ్చామని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉద్ఘాటించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని చెప్పుకొచ్చారు. ఇవాళ(మంగళవారం) విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్‌లోని ఏకడమిక్ - మిగతా3లో



## భూమిపైకి శుభాంశు శుక్లా

- అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు..
- వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు
- ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు

## పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం



- దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు
- ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే
- 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారు
- 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది
- సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది
- ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు

**దిల్లీ**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా - మిగతా3లో



## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..

- 'పహల్గామ్'పై సంచలన నివేదిక
- పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగింది
- పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర

## ఏరోస్పేస్ ఇండస్ట్రీకి భూములు ఇవ్వలేమన్న కర్ణాటక సర్కారు

- ఏపీ వైపు చూడొచ్చు కదా అంటూ నారా లోకేశ్ పిలుపు
- కర్ణాటకలో ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ కోసం భూసేకరణ
- భూసేకరణ ప్రక్రియ ఉపసంహరించుకున్న సిద్ధరామయ్య సర్కారు
- తమ వద్ద అనుకూలమైన పాలసీ ఉందన్న నారా లోకేశ్



**విజయవాడ**

బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్న, చుట్టుపక్కల గ్రామాల్లో ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం చేపట్టదలచిన భూసేకరణ ప్రక్రియను కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రైతుల తీవ్ర నిరసనల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం 1,777 ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత ప్రణాళిక వేసింది. అయితే, ఈ ప్రాంతంలోని రైతులు, భూ యజమానులు భూసేకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. పరిశ్రమలు తరలిపోయే అవకాశం ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలకు - మిగతా2లో

## భూసేకరణకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

**అమరావతి**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మౌనంగా ఉంటున్నారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీకి తొత్తుగా మారారంటూ వైసీపీ నేతలు విమర్శించవచ్చు గాక. కానీ ప్రజాసమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తారని మరోసారి రుజువయింది. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సి రావడంతో పాటు వెనక్కు తగ్గినట్లు తెలిసింది. అందుకు కారణం పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలోనే సున్నితంగా తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారంటున్నారు. జనంనాడి పట్టి వెళ్లాలని, అలాగే ప్రత్యర్థుల చేతికి అనవసరంగా ఆరోపణలు చేసేందుకు అవకాశమివ్వకూడదన్న పవన్ అభిప్రాయంతో చంద్రబాబు కూడా ఏకీభవించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమారావతికి మరో ముప్ఫయి వేల ఎకరాలు అదనంగా రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించారు. తొలి దశలో ఇరవైవేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములను సేకరించాలని నిర్ణయించారు. భూ సమీకరణ జరిపే గ్రామాల్లో గ్రామ సభలను కూడా అధికారులు నిర్వహించారు. అయితే ఇప్పటి వరకూ సేకరించిన భూములకు సంబంధించి - మిగతా3లో

## 'నైపుణ్యం పోర్టల్'ను సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి

- యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'
- ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో నారా లోకేశ్ మంత్రి సమీక్ష
- ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో అవకాశాలు కల్పించాలని సూచన



# ఏదో ఒకటి చేయాల్సిందే..

**ఇంటర్నెట్ డెస్క్:** సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసు కుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే..చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.

ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.



# భూమిపైకి శుభాంశు శుక్లా

**వాషింగ్టన్:** అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా నింగి నుంచి సగర్వంగా నేలకు తిరిగొచ్చాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు.. మరో ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి సురక్షితంగా భూపైకి చేరుకున్నారు యాక్సియం-4 మిషన్ లో భాగంగా... అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు భూమిపైకి చేరుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 2.50 నిమిషాలకు కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్ అయ్యారు. డ్రాగన్ స్పేస్ క్యాప్స్‌లో భూమి మీదకు చేరుకున్నారు. వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఐఎస్ఎస్ నుంచి ఘనంగా వీడ్కోలు**

ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆ సందర్భంగా పరస్పర కౌగిలింతలు, కరచాలనాలు ముగిసిన అనంతరం వాతావరణం ఉద్వేగపూరితంగా మారింది. 18 రోజుల పాటు కలిసి గడిపిన క్షణాలను అందరూ ఆనందంగా నెమరేసుకున్నారు. ముఖ్యంగా శుభాంశు రుచి చూపిన క్యారెట్, పెసరపప్పు హల్వాను ఎన్నటికీ మర్చిపోలేమని సహచరులు చెప్పుకొచ్చారు.

**జూన్ 25న శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ప్రారంభం**

శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర జూన్ 25, 2025న ప్రారంభమైంది. అమెరికాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా శుక్లా బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. 28 గంటల ప్రయాణం తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. అక్కడ పైలట్ శుక్లా నేతృత్వంలోని గ్రూప్ మొత్తం 60 రకాల శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించింది. ఇందులో శుక్లా ఒక్కరే స్వయంగా 7 ప్రయోగాలు నిర్వహించారు.



**ఐఎస్ఎస్‌లో 60కి పైగా ప్రయోగాలు**

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో 18 రోజులు గడిపింది. ఆ క్రమంలో 60 కీలక ప్రయోగాలు చేపట్టింది. అంతరిక్షంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై శుక్లా అధ్యయనం చేశారు. మానవ జీర్ణవ్యవస్థ ఖగోళంలో ఎలా పని చేస్తుందనే అంశంపై భారత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక వీడియోను ఆయన రూపొందించారు.

దాంతోపాటు నలుగురు వ్యోమగాముల బృందం తమ మానసిక స్థితిగతులపైనా ప్రయోగాలు చేసి చూసింది. ఆ క్రమంలో ఫ్లోటింగ్ వాటర్ బబుల్ తయారు చేసి అందులో గడిపింది. అది అద్భుతమైన అనుభవమని శుభాంశు గుర్తు చేసుకున్నారు. "ఐఎస్ఎస్‌లో ప్రతి క్షణాన్నీ పూర్తిగా ఆస్వాదించా. ముఖ్యంగా కిటికీ పక్కన కూచుని కిందకు చూడటాన్ని. బహుశా నా జీవితంలోకెల్లా అత్యంత అద్భుతమైన అనుభూతి అది" అని చెప్పారు. అంతరిక్షంలో వ్యవసాయం దిశగా కూడా వ్యోమగాములు పలు కీలక పరీక్షలు జరిపారు.

**76 లక్షల మైళ్లు..288 భూ ప్రదక్షిణలు**

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో గడిపిన 18 రోజుల్లో భూమి చుట్టూ ఏకంగా 76 లక్షల మైళ్లకు పైగా ప్రయాణించింది. ఆ క్రమంలో 288 సార్లు భూప్రదక్షిణలు చేసింది.

**నవభారత శకమిది శుభాంశు భావోద్వేగం**

భూమికి తిరుగు ప్రయాణమయ్యే ముందు శుభాంశు ఐఎస్ఎస్‌లో వీడ్కోలు ప్రసంగం చేశారు. 41 ఏళ్ల ముందు రాకేశ్ శర్మ రూపంలో తొలి భారతీయుడు అంతరిక్షంలో కాలు పెట్టిన క్షణాలను, అక్కడినుంచి భారత్ కనిపించిన తీరును వర్ణించిన వైనాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. "మా తిరుగు ప్రయాణం సందర్భంగా ఈ రోజు ఆకాశం నుంచి భారత్ ఎలా కనిపిస్తుందో చూడాలని మా బృందమంతా ఉత్సాహపడుతోంది. నేటి భారత్ ఘనమైన ఆకాంక్షల భారత్. నిర్భయ భారత్. సగర్వంగా తలెత్తుకుని సాగుతున్న భారత్. అందుకే నేడు కూడా నా దేశం మిగతా ప్రపంచమంతటి కంటే మిన్నగా (సారే జహా సే అచ్చా) కనిపిస్తోందని చెప్పగలను" అంటూ నాడు రాకేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలను శు భాంశు పునరుద్ఘాటించారు. అక్కడి సహచరులపై శుభాంశు ఈ సందర్భంగా ప్రశంసల జల్లు కురిపించారు. "ఈ యాత్ర ఇంత అద్భుతంగా సాగుతుందని జూన్ 25న ఫాల్కన్%-%9 రాకెట్ ద్వారా అంతరిక్షానికి పయనమయ్యే క్షణాల్లో నేనస్సలు ఊహించలేదు! ఇదంతా ఇదుగో, ఇక్కడ నా వెనక నుంచున్న ఈ అద్భుతమైన వ్యక్తుల వల్లే సాధ్యమైంది. ఈ యాత్రను మా నలుగురికీ అత్యంత ప్రత్యేకమైనదిగా మార్చింది వీళ్లే. అంకితభావంతో కూడిన ఇలాంటి అద్భుతమైన వృత్తి నిపుణులతో కలిసి పని చేయడం నిజంగా మరచి పోలేని అనుభూతి" అంటూ హర్షం వెలిబుచ్చారు.

# కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునన విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటన్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. వాణిజ్యం విషయం లో విధిస్తున్న టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15-20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్‌పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్‌లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది.ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్‌లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు.కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్‌లు మరింత పెరుగుతాయి. బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది. ఈ టారిఫ్‌లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.




## రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు



**ఢిల్లీ:** భారత్ జోడోయాత్రలో నమోదైన కేసులో భాగంగా ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరైంది. భారత్ జోడోయాత్రలో ఇండియన్ ఆర్మీని కించపరిచే విధంగా రాహుల్ వ్యాఖ్యలు చేశారనే పరువు నష్టం కేసులో ఆయనక లక్నో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిలోభాగంగా రూ. 20 వేల పూచీకత్తు, రెండు బాండ్లు సమర్పించారు రాహుల్ గాంధీ న్యాయవాదులు. ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది కోర్టు. 2022, డిసెంబర్ 16వ తేదీన భారత్ జోడో యాత్రలో భాగంగా భారత్ ఆర్మీ సైనికుల్ని రాహుల్ కించ పరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంక్ శ్రీవాస్తవ తరఫున వివేక్ తివారీ అనే న్యాయవాది రాహల్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఇండియన్ ఆర్మీని రాహల్ కించపరిచారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను చైనా ఆర్మీ కొడుతున్నా భారత్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ జోడోయాత్రలో ప్రశ్నించారు. ఎల్‌వోసీ వెంబడి చైనా చర్యలకు భారత్ ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని నిలదీశారు. ఈ వ్యాఖ్యలపైనే రాహుల్‌పై కేసు నమోదైంది. భారత్ ఆర్మీని కించపరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. అదే సమయంలో దేశంలోని పలు చోట్ల రాహుల్ గాంధీపై ప్రత్యర్థి పార్టీలు రాజకీయ పిటిషన్లు దాఖలు చేశాయి. మరొకవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాందీకి ఈ జనవరిలో ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది. 2019లో లోక్‌సభ ఎన్నికల సమయంలో జార?ండ్‌లోని చైబాసా పట్టణంలో బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన హంతకుడు అని మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకుడు నవీన్ ఝా 2019లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఆమెది ఆత్మహత్య కాదు..

## భాజపా వ్యవస్థ చేసిన హత్య



**ఇంటర్నెట్‌డెస్క్:** లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటించుకొన్న యువతి మూడు రోజులు మృత్యువుతో పోరాడి మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య అని భాజపాపై మండిపడ్డారు. బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులు.. బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే భాజపా వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య. మోదీజీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?. దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థిని విభాగాధిపతి సమీర్‌సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తన మాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి పురోగతి కన్పించలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధిత విద్యార్థిని కాలేజీ క్యాంపస్‌లోనే నిరసన చేపట్టింది. ఈక్రమంలోనే జూన్ 12న ఒక్కసారిగా ప్రిన్సిపల్ కార్యాలయానికి పరుగెత్తిన ఆమె.. అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తోటి విద్యార్థులు ఆమెను రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం బాధితురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా సోమవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయింది.

## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగిందని, ఇది పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)చేసిన కుట్ర అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ ఉగ్రదాడి అనంతరం మే 7న పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత్ 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రతీకార దాడులు చేపట్టింది. పహల్గామ్ దాడికి విదేశీ ఉగ్రవాదులను మాత్రమే మోహరించాలని, పూర్తి గోప్యతను పాటించాలని, కశ్మీరీ ఉగ్రవాదులను తీసుకోవద్దని ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ .. లష్కర్ కమాండర్ సాజిద్ జట్‌కు నిర్దిష్ట ఆదేశాలు ఇచ్చిందని భద్రతా వర్గాలు తెలిపాయి. కొంతకాలంగా జమ్ముకశ్మీర్ ఉంటున్న విదేశీ ఉగ్రవాదుల ప్రమేయంతో ఈ దాడులకు పాల్పడాలని కూడా వారు సూచించారని సమాచారం. స్థానిక ఉగ్రవాదులు ఈ ఘటనలో పాల్గొనలేదని ఒక సీనియర్ అధికారి టైమ్స్ ఆఫ్ ఇండియాకు తెలిపారు. నిషేధిత లష్కరే తోయిబా సంస్థకు ప్రాక్సీ గ్రూప్ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ పహల్గామ్ దాడికి బాధ్యత వహించింది. దాడి చేసిన ఇద్దరూ పాకిస్తాన్ జాతీయులుగా భద్రతా దళాలు గుర్తించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే ఆరోపణలతో ఇద్దరు స్థానికులను అరెస్ట్ చేశారు. మే 7న 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ ఈ ఉగ్ర దాడికి ప్రతిస్పందించింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బాంబు దాడులు చేసి, వందమంది ఉగ్రవాదులను అంతమొందించింది.

# కలకలం రేపుతున్న విజయిసాయి ట్వీట్



**విజయవాడ :** నేను రాజకీయాలకు దూరంగా ఉన్నానేమో కానీ రాజకీయం మాత్రం నా నుంచి దూరంగా లేదు" అంటూ అప్పట్లో చిరంజీవి చెప్పిన డైలాగ్ ఇప్పుడు విజయసాయిరెడ్డికి కరెక్ట్‌గా సరిపోతుంది. తనకు ఈ రాజకీయాలు వద్దు వ్యవసాయం చేసుకుంటానని చెప్పి వెళ్లిపోయి ఆరు నెలలు దాటింది. అయినా సరే ఆయనను మాత్రం రాజకీయాలు వదలడం లేదు. ఏదో రూపంలో రాజకీయాల్లో ఆయన పేరు వినిపిస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో మరింత ఎక్కువైంది. వీటికి తోడు ఆయన చేసిన ట్వీట్ మరింత ఆసక్తిని రేపుతోంది. విజయసాయిరెడ్డి ట్వీట్ చూస్తే మాత్రం ఆయన రాజకీయ రంగ పునఃప్రవేశానికి రెడీ అయినట్టు స్పష్టమవుతోంది. అయితే ఏ పార్టీలోకి వెళ్తారు ఆయనకి ఉన్న ఆప్షన్స్ ఏంటో ఒక్కసారి పరిశీలిస్తే... విజయసాయిరెడ్డి వైసీపీలోకి రావాలని ఓ వర్గం నేతలు బలంగా కోరుకుంటున్నారు. ఈ మధ్య వైసీపీ సోషల్ మీడియాలో కూడా విజయసాయి రెడ్డి రీ ఎంట్రీపై చర్చ సాగింది. దీన్ని కొందరు స్వాగతిస్తుంటే మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తే ప్రత్యర్థులకు చుక్కలే అంటూ కూడా కొందరు కామెంట్ చేశారు. దీన్ని వ్యతిరేకించిన వాళ్లు కూడా అదే రేంజ్‌లో ఉన్నారు. ఆయన్ని నమ్మే పరిస్థితిలో జగన్ లేడనే వాళ్లు లేకపోలేదు. అయితే వైసీపీ అధినాయకత్వంపై విజయసాయిరెడ్డి ఘాటుగానే విమర్శలు చేశారు. సజ్జల, వైవి సుబ్బారెడ్డిన టార్గెట్ చేస్తూ ఆరోపణలు గుప్పించారు. జగన్‌పై ఎలాంటి విమర్శలు చేయకపోయినప్పటికీ వారి మాటలు విని తనపై ద్వేషం పెంచుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన్ని మళ్లీ వైసీపీ అక్కున చేర్చుకుంటుందా అనేది అనుమామే. అయితే ఇంతకంటే దారుణంగా మాట్లాడిన వాళ్లనే జగన్ అక్కున చేర్చుకొని మంత్రిపదవులు ఇచ్చారని వారితో పోల్చుకుంటే విజయసాయిరెడ్డి చాలా బెటర్ అంటున్నారు. బొత్స, ధర్మాన ప్రసాదరావు, వంశీ లాంటి వాళ్లను గుర్తు చేస్తున్నారు. ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానించినా మిగతా నాయకులతో పొసగడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారిపై విమర్శలు చేసిన వ్యక్తి ఇప్పుడు వారితో కలిసి పని చేసే పరిస్థితి ఉంటుందా అనేది అనుమానే అంటున్నారు. ఆయన స్థాయికి తగ్గట్టు ఉండదని భవిష్యత్‌లో ఎలాంటి పదవుల్లో కూడా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే మాట గట్టిగా వినిపిస్తోంది. అందుకే అలాంటి ఆలోచన విజయసాయిరెడ్డి చేయకపోవచ్చని మాట బలంగా వినిపిస్తోంది. రెండో ఆప్షన్ బీజేపీ. విజయసాయిరెడ్డికి బీజేపీ అధినాయకత్వం వద్ద మంచి పలుకుబడే ఉంది. వైసీపీతో పోల్చుకుంటే బీజేపీ నేతలతో ఎలాంటి విభేదాలు లేవు. కేవలం రాష్ట్రంలో టీడీపీ, జనసేన నేతలు మాత్రమే అభ్యంతరం చెప్పే అవకాశం ఉంది. ఢిల్లీ నుంచి నెల్లూరు బీజేపీ వరకు అందరూ ఆయన్నిఆహ్వానించే వాళ్లే అంటున్నారు. ఉన్న రెండు ఆప్షన్స్‌లో దీనికే విజయసాయిరెడ్డి మొగ్గు చూపుతారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. భగవద్గీత శ్లోకం చెప్పిన విజయసాయి రెడ్డి బీజేపీలోకి వెళ్తున్నట్టు హింట్ ఇచ్చారనే వారు ఉన్నారు. ప్రతిపక్షంతోపాటు అన్ని రాజకీయా పార్టీలు రాజధర్మాన్ని పాటించాలనే స్టేట్మెంట్‌తో తన ట్వీట్ ప్రారంభించారు. కర్మణ్యే వాధికారస్తే అనే శ్లోకంతో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కర్మలను ఆచరించడంపైనే అధికారము ఉంటుందని వాటి ఫలితాలపై ఉండదని చెప్పుకొచ్చారు. ఆ ఆ ఫలితాలకు కారణం కాకూడదని అలాగనే పనులు చేయకుండా ఉండొద్దని అన్నారు. ఇది కచ్చితంగా తన పొలిటికల్ రీ ఎంట్రీపై ఇచ్చిన హింటే అంటున్నారు అభిమానులు. ఈ ట్వీట్‌పై మరో వాదన కూడా వినిపిస్తోంది. లిక్కర్ కేసులో విజయసాయిరెడ్డిని మరోసారి సిట్ పిలిచింది. దానిని ఉద్దేశించే పెట్టి ఉంటారని అంటున్నారు. సిట్ విచారణ ఫలితం ఎలా ఉన్నా సరే నీకు తెలిసింది చెప్పి రావడం ధర్మం అనే యాంగిల్‌లో ఈ ట్వీట్‌ను డీ కోడ్ చేస్తున్నారు మరికొందరు. ఏమైనా సరే విజయసాయిరెడ్డి మాత్రం ఒక్క ట్వీట్‌తో అందరి బుర్రలకు పని చెప్పారు. ఆయన సీఏ బుర్రలో ఏముందో తెలియదు కానీ దాన్ని డీ కోడ్ చేసే పని మాత్రం సోషల్ మీడియాకు ఇతరులకు ఇచ్చేశారు. దీనిపై ఎవరు ఎన్ని విశ్లేషణలు చేసినా సిట్ విచారణకు వచ్చినప్పుడు ఆయన చెప్పే విషయాల కోసం మరికొందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# భూసేకరణకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

-మొదటిపేజీ తరువాయి

ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వలేదని, కొత్తగా మళ్లీ భూసమీకరణ ఏందంటూ రైతులు కొంత వ్యతిరేకించారు. తొలిదశలో ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చిన భూములకు ఇంకా రైతులకు కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు ఇవ్వకుండానే మళ్లీ మొదలు పెడితే ఎలా అని గ్రామసభల్లో రైతులు అధికారులను సూటిగా ప్రశ్నించారు. తాము ఇవ్వబోమంటూ కొందరు పవన్ కల్యాణ్ ను కూడా కలిశారు. నిర్మొహమాటంగా చెప్పడంతో... అయితే ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశంలో నిర్మొహమాటంగా చెప్పినట్లు తెలిసింది. తొలుత తీసుకున్న ముప్పయి ఏడు వేల ఎకరాలకు సంబంధించి భూమిని అభివృద్ధి చేయకుండానే మరోసారి ల్యాండ్ పూలింగ్ అంటూ వెళితే రైతుల్లో కూడా నమ్మకం కలగడం లేదని, తాము ఇప్పటికే తొలిదశలో భూములు ఇచ్చి పదేళ్లు దాటుతున్నా తాము కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని, కనీసం తమకు ప్లాట్లు ఇస్తే వాటిని విక్రయించుకునైనా పిల్లల పెళ్లిళ్లు చేస్తామని ఆవేదన చెందారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అదనంగా సేకరించాల్సిన భూమి విషయంలో పునరాలోచించుకుంటే మంచిదని సూచించారు. గతంలో కూడా హోం శాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో మహిళలను కించపరుస్తూ పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నార... అదనపు భూసమీకరణపై విపక్షాల నుంచి ప్రజల నుంచి కూడా వ్యతిరేకత వస్తుందని, అది వైసీపీకి అడ్వాంటేజీగా మారే అవకాశముందని, ఆ అవకాశం ఇవ్వకూడదని పవన్ మంత్రివర్గ సమావేశంలోనే అభిప్రాయపడినట్లు తెలిసింది. ఇందుకు నాదెండ్ల మనోహర్ కూడా ఈ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని, బలవంతపు భూ సమీకరణ చేయవద్దని కోరినట్లు తెలిసింది. దీనికి తోడు అదనపు భూ సమీకరణపై కనీసం మిత్ర పక్షాలతో మాట మాత్రమైనా చెప్పకుండా, కూటమిలోని మిగిలిన పార్టీల అభిప్రాయం తెలుసుకోకుండా మంత్రులు ప్రకటన చేయడాన్ని కూడా పవన్ తప్పుపట్టినట్లు తెలిసింది. దీంతోనే అదనపు భూ సమీకరణ విషయంలో కొన్నాళ్లు ఆగాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద ఏడాది కాలంలో తొలిసారి ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రివర్గ సమావేశంలో పవన్ తప్పుపట్టినట్లయిందని జనసేన నేతలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

**బాధ్యతగా నిర్వహిస్తా**

గోవా గవర్నర్‌గా నియమించడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. పైడితల్లి అమ్మవారి దీవెనలు అనుకుంటున్నానని తెలిపారు. దేశానికి సేవ చేసే అవకాశం లభించిందని అశోక్ గజపతి రాజు తెలిపారు. తాను గవర్నర్ గా నియమితులవుతానని ఊహించలేదని, కానీ తన పేరు ఖరారు కావడం ఆనందంగా ఉందని అశోక్ గజపతి రాజు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పేరును ప్రతిపాదించడం.. కేంద్రం ఆమోదించడం చాలా సంతోషంగా ఉందని అశోక్ గజపతి రాజు అన్నారు. మోదీ ప్రధాని కాకపోతే, చంద్రబాబు సీఎం కాకపోతే.. తనకు ఈ గవర్నర్ పదవి వచ్చేది కాదన్న ఆయన గోవా వేరీ ప్రోగ్రెసివ్ స్టేట్ అని గవర్నర్ పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ధన్యవాదాలు తెలిపారు.

# పదవికి వన్నె తెచ్చే గజపతిరాజు...

**విజయనగరం :** మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు అనుకున్నట్లే గవర్నర్ పదవి లభించింది. దేశంలో మొత్తం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్ గా ప్రొఫెసర్ ఆషిమ్ కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా రకవీందర్ గుప్తా, గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతి రాజును నియమించారు. దీంతో మరో తెలుగు గవర్నర్ బండారు దత్తాత్రేయను మరో రాష్ట్రానికి గవర్నర్ గా నియమిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే ఇంద్రసేనారెడ్డితో పాటు ఏపీకి చెందిన కంభంపాటి హరిబాబులు గవర్నర్ లుగా ఉన్నారు. అంటే తెలుగు రాష్ట్రాల నుంచి ముగ్గురు గవర్నర్లకు మాత్రమే అవకాశం ఉందా? అన్న సందేహం కలుగుతుంది. పూసపాటి అశోక్ గజపతి రాజు అందరికీ సుపరిచితులే. గత ఎన్నికల్లో ఆయనకు విజయనగరం ఎంపీ టిక్కెట్ ఇవ్వకుండా ఆయన కుమార్తె ఆదితి గజపతి రాజుకు విజయనగరం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినప్పుడే రాజుగారు గవర్నర్ అవుతారన్న ప్రచారం మొదలయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం తర్వాత పూసపాటి అశోక్ గజపతి రాజు గవర్నర్ గా నియమితులైయ్యారు. పెద్దాయన అంటే పార్టీలో అందరికీ గౌరవమే. నీతికి నిజాయితీకి పేరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్ గజపతి రాజు అనేక సార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రిగా చేసినా ఎటువంటి ఆరోపణలు ఆయనపై రాలేదు. నిక్కచ్చిగా ఉండే నేతల్లో అశోక్ గజపతి రాజు ఒకరు. ప్రస్తుతమున్న రాజకీయాల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని డిసైడ్ అయి తన వారసురాలిని పాలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు ఎటువంటి పదవి లేకుండా ఏడాది నుంచి కోటలోనే పరిమితమవుతుండటం ఆయనను అభిమానించే వారికి మనస్తాపం కలిగించేదే. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన ట్రస్ట్ విషయంలోనూ ఇబ్బంది పెట్టింది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది. టీడీపీలో సీనియర్ నేతలను పక్కన పెట్టాల్సి రావడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సి రావడంతో ఆయనకు గత ఎన్నికల్లో టిక్కెట్ నాయకత్వం ఇవ్వలేదు. భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటుండటంతో సీనియర్ నేత అయిన అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమిస్తారని ఎప్పటి నుంచో ప్రచారం జరిగింది. పూసపాటి అశోక్ గజపతి రాజు కూడా తనకు రావాల్సిన సమయంలోనే వస్తుందని, అప్పటి వరకూ వెయిట్ చేయడమే తప్ప ఏం చేయలేమని గ్రహించిన రాజుగారు ఏడాది కాలం నుంచి మౌనంగానే ఉంటున్నారు. 1951లో జన్మించిన అశోగ్ గజపతిరాజు గ్వాలియర్ లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నారు. మంచి భావాలు కలిగిన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. చంద్రబాబు కేబినెట్ లో క్షత్రియ సామాజికవర్గానికి మంత్రి పదవి దక్కనప్పుడు కూడా పూసపాటి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఖాయమని అనుకున్నారు. ఈలోపు డిప్యూటీ స్పీకర్ గా రఘురామ కృష్ణరాజును నియమించడంతో క్యాబినెట్ ర్యాంక్ కావడంతో ఇక అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గిరీ రాదేమోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కానీ అందరి ఆలోచనలు పటాపంచలు చేస్తూ ఆయన గవర్నర్ గా నియమిస్తూ విజయనగరం జిల్లా?లోనే కాకుండా రాష్ట్రంలోని టీడీపీ అభిమానులందరూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## చంద్రబాబు సర్కార్ మా భూములు లాక్కుంటుంది

-మొదటిపేజీ తరువాయి

ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. మీ పోరాటానికి అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అవసరమైతే గ్రామానికి కూడా వస్తానని జగన్ చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన యాదవ్ మాట్లాడుతూ.. కరేడులో భూసేకరణ వెనుక పెద్ద కుట్రలు ఉన్నాయన్నారు. ఆల్రెడీ ఇండోసోల్‌కు భూములు తీసుకుని మళ్ళీ భూసేకరణ ఎందుకు? అంటూ ఆయన ప్రశ్నించారు. "పచ్చని పంటపొలాలను లాగేసుకుంటామంటే ఒప్పుకోం. వైఎస్ జగన్‌ని కలిసి ప్రభుత్వ కుట్రలను వివరించాం. ఇండోసోల్ కి ఆల్రెడీ భూములు ఎలాట్ చేసి ఇప్పుడు మరోచోట ఇస్తామంటూ భూములు సేకరించటం కరెక్ట్ కాదని మధుసూదన యాదవ్ అన్నారు.

కరేడు గ్రామ రైతు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ.. మా రైతుల సమస్యలను వైఎస్ జగన్‌కి వివరించాం. మాకు అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. జగన్ మా గ్రామానికి వస్తానన్నారు. మా ప్రాణమైనా ఇస్తాం.. కానీ ప్రభుత్వానికి మా భూములు ఇవ్వం. పరిశ్రమల పేరుతో భూములు లాక్కోవాలని చూస్తున్నారు. ఇండోసోల్ పేరుతో భూ వ్యాపారం చేస్తామంటే సహించం. సెంటు భూమి కూడా ఈ ప్రభుత్వానికి ఇచ్చేదిలేదు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ.. "మా హయాంలో రామాయపట్నం పోర్టు తెచ్చినప్పుడు ఒక్క సమస్య కూడా రాలేదు. బాధితులకు నచ్చచెప్పి పునరావాసం కల్పించాం. ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటు కావాల్సిన భూములు కూడా ఇచ్చాం. కానీ చంద్రబాబు ప్రభుత్వం కుట్ర చేసింది. ఇండోసోల్‌ను బలవంతంగా మరో చోటకు తరలించాలని చూస్తోంది. కరేడులో అన్ని రకాల పంటలు పండుతాయి. ..సంవత్సరం పొడవునా పంటలు పండే గ్రామం అది. రెండున్నర వేల మత్స్యకార కుటుంబాలను ఖాళీ చేయించాలని చూస్తున్నారు. ఎస్టీలంతా గ్రామంలోని పొలాల్లో పనులు చేసుకుని బతుకుతారు. వారిని కూడా వెళ్లగొట్టాలని చూస్తున్నారు. కరేడులో 18 వేల మంది ఉన్నారు. వారందరినీ రోడ్డున పడేయాలని చూడటం కరెక్ట్ కాదు. సముద్రం ఒడ్డున 30కిమీ వరకు భూములు లాక్కునే కుట్రలు జరుగుతున్నాయి. అనేక గ్రామాలను కబళించడానికి ప్రయత్నం చేస్తున్నారు" అని మాధవరావు మండిపడ్డారు.

## కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

నియమించిన నేపథ్యంలో అమిత్‌షాకు సీఎం థాంక్స్ చెప్పారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటున్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు.

## జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది

-మొదటిపేజీ తరువాయి

బ్లాక్‌ను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, కూటమి నేతలు, వైద్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. 2020లో నేషనల్ హెల్త్ అర్బన్ 15వ ఫైనాన్స్ కమిషన్ కింద 520 యూపీహెచ్సీలు మంజూరు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించామని తెలిపారు. విశాఖకి 48 యూపీహెచ్ఎల్‌లు మంజూరయ్యాయని వివరించారు. స్టేట్ క్యాన్సర్ సెంటర్ 2018లో మంజూరయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. సంవత్సరంలో ఏడు కోట్ల 48 లక్షల ఓపీలు నమోదు అవుతున్నాయని వెల్లడించారు. గత సంవత్సర కాలంగా 17శాతం ఐపీ సేవలు పెరిగాయని... 7శాతం డయగ్నోస్టిక్ టెస్టులు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలో ఓపీ, ఐపీ సేవలు భారీగా పెరిగాయని అన్నారు. సూపర్ స్పెషాలిటీలో 59శాతం వేకెన్సీలు ఉన్నాయని చెప్పారు. టెలి మానస్‌లో భాగంగా మానసిక కౌన్సెలింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు మంత్రి సత్యకుమార్ యాదవ్. గత జగన్ ప్రభుత్వం పేదల వైద్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు ఎలాంటి నిర్మాణాలు చేయలేదని విమర్శించారు. జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వంలో భూమిని ఆక్రమించి పార్టీ ఆఫీసులు నిర్మించుకున్నారని.. కానీ పేదల కోసం ఎలాంటి ఆస్పత్రి నిర్మాణాలు చేపట్టలేదని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేసినప్పటికీ ఆస్పత్రుల కోసం చర్యలు తీసుకోలేదని.. కానీ వారి సొంతంగా నివాసం ఉండటానికి రుషికొండలో పెద్ద ప్యాలెస్ కట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఏపీలో జగన్ ప్రభుత్వ విధానం వల్ల సైకాలజిస్ట్‌ల కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో జగన్ పరామర్శల యాత్రల పేరుతో దండయాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏపీలో జగన్ వికృతమైన చేష్టలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సొంత కార్యకర్తల ప్రాణాలను పణంగా పెట్టి దాడులను ప్రోత్సహిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం

-మొదటిపేజీ తరువాయి

సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. "దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చింది. మైనారిటీ ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్..

**విశాఖపట్టణం :** ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్ధతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. 'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను కూడా సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. దీనిలో 150 షాపులను మూసివేశారు. ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈగల్ బృందాలు, రైల్వేశాఖ కలిసి తనిఖీలు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి 37 కిలోల గంజాయి, 152 గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు ఒకప్పుడు గంజాయికి హబ్‌గా ఉండేవి. కానీ ఇప్పుడు అక్కడ మంచి కాఫీని పండిస్తున్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఏజెన్సీలో 325 హాట్ స్పాట్‌లను గుర్తించాము. గిరిజనుల జీవనోపాధి




కోసం ప్రత్యామ్నాయ పంటల సాగుకు సహాయం చేస్తున్నాము. ఎక్సైజ్ ఆదాయంలో 2% ఈగల్ విభాగానికి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది' అన్నారు. ఏపీ హోంమంత్రి అనితకు ఊహించని అనుభవగంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈగల్ ఐజీ రవికృష్ణ. 'విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు గతంలో గంజాయి హబ్‌గా పేరు ఉంటే.. ఇప్పుడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మారుతున్నాయి. త్వరలో ఆపరేషన్ గరుడ 2 మొదలవుతుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా 1972కు సమాచారం ఇస్తే 24గంటలు ఈగల్ సిబ్బంది అందుబాటులో ఉండి చర్యలు తీసుకుంటారు' అని వివరించారు.

# ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలి

**వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**గుర్రంకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**గుర్రంకొండ ప్రజా జ్యోతి జూలై 15:** ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గుర్రంకొండ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం ఉదయం, గుర్రంకొండ మండలం గుర్రంకొండ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా లేదా వంటి అంశాలపై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని, తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని, ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తనపై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని పీహెచ్సీలలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదని వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, మేటర్నల్ హెల్త్, నియోనేటల్ హెల్త్, అభ ఐడి మ్యాపింగ్, తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని



పిహెచ్సిలు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. అనంతరం గుర్రంకొండ మండలం అరికెల వారి పల్లి గ్రామానికి సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీ పై హరి గల వారి పల్లి గ్రామాన్ని సందర్శించి గుర్రంకొండ మండల తాసిల్దార్ కు తగు సూచనలు చేశారు.

# కార్గిల్ అమర వీరుడికి ఆర్మీ నుంచి ఘన సన్మానం హాజీ బాషా పేరిట ముఖద్వారం ఏర్పాటు చేయాలి:

తాంద్ర సాంబశివరావు

**బాపట్ల జూలై 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గం చందోలు గ్రామంలో కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన మహమ్మద్ హాజీ భాష కుటుంబాన్ని ఆర్మీ అధికారులు మంగళవారం పరామర్శించారు 1999 కార్గిల్ యుద్ధంలో అమరుడైన సేనా మెడల్ అవార్డు గ్రహీత మహమ్మద్ హాజీ బాషా కుటుంబాన్ని పరామర్శించేందుకు కార్గిల్ ప్రాంతంలోని 8 మౌంటెన్ డివిజనల్ హెడ్‌క్వార్టర్స్ నుండి మిలిటరీ ప్రతినిధులు చందోలు వచ్చారు. వీరు కుటుంబానికి మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ,దేశానికి ప్రాణత్యాగం చేసిన హాజీ బాషా సేవలు చిరస్మరణీయాలు. ఆయన దేశభక్తి ప్రతి యువసైనికుడికి ఆదర్శం కావాలి అని తెలిపారు. ప్రభుత్వ వాగ్దానాన్ని నిలబెట్టుకుని హాజీ బాషా పేరిట చందోలు గ్రామ ముఖద్వారం ఏర్పాటు చేయాలని కలెక్టర్ జె వెంకట మురళిని త్వరలో కలవనున్నట్లు వెల్లడించారు.కార్గిల్ యుద్ధంలో హాజీ



బాషా పోరాటాన్ని గుర్తు చేస్తూ మిలిటరీ ప్రతినిధి జెస్ఓ ఎం.వెంకటరెడ్డి మాట్లాడుతూ,బాంబు దాడిలో వీరమరణం పొందిన హాజీ బాషా సాహసం గుర్తించి, సేనా మెడల్‌తో ఆయనను సత్కరించాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల మాజీ సైనిక సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నందలూరులో సుపరిపాలన తొలి అడుగు

**నందలూరు ప్రజా జ్యోతి జూలై 15** నందలూరు 91 ,92 బూత్ పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య ,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ లు మాట్లాడుతూ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చెమ్మర్తి జగన్ మోహన్ రాజు గారి సూచన మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు అన్నారు .ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంట్రా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ సమస్య పరిష్కారం కోసం యాప్ ద్వారా ప్రభుత్వానికి సమస్యలను పంపించడం జరుగుతుందన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు.అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రజలతోనే ఉంటుందని అన్నారు.అధికారం వచ్చిన ఏడాదికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని అన్నారు.రాష్ట్రంలో అధికార పక్షం మేమే ప్రతిపక్షం మేమే అని అన్నారు .వైసిపి పార్టీకి రాష్ట్ర ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ఎద్దేవా



చేశారు.ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడపోతుల రాము ,91 బూత్ కన్వీనర్ జ్యోతి శివ, 92 బూత్ కన్వీనర్ వరదయ్య, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేష్, బీసీ గురుకుల పాఠశాల చైర్మన్ వేణుగోపాల్ ,నాయకులు మస్తాన్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# యుట్యూబ్ వీడియోలు చూసి బైక్ దొంగలుగా మారిన యువకులు

**బైక్ దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు బీటెక్ విద్యార్థులు అరెస్ట్**

**25 లక్షల 20 వేలు విలువ గల 17 ద్విచక్ర వాహనాలను సీజ్**

**కేసు వివరాలను వెల్లడించిన చీరాల డిఎస్పి మోయిన్**

**బాపట్ల జూలై 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాలు దొంగిలించే ముఠాను అరెస్ట్ చేశారు. ఇంజినీరింగ్ చదువుతున్న 7 మంది విద్యార్థులు కలిసికట్టుగా 16 బుల్లెట్లు, ఒక స్కూటీ దొంగిలించినట్లు చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ తెలిపారు. ముద్దాయిల వద్ద నుంచి రూ.25,20,000 విలువైన వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు.బాపట్ల ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో ఏర్పాటైన ప్రత్యేక బృందం సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకుంది. అరెస్టయినవారంతా ఒంగోలు క్విఈస్,ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతూ డబ్బు కోసం యూట్యూబ్ వీడియోల ఆధారంగా బుల్లెట్ వాహనాలు దొంగలించేవారని పోలీసులు తెలిపారు. దొంగిలించిన వాహనాలలో కొన్ని వాడుతుండగా, మిగిలినవి అమ్మేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అరెస్ట్ చేశారు. వీరిలో ముఖ్య నిందితుడు పల్లా సాయిరాం కాగా, మిగతా నిందితులు పల్నాడు, నెల్లూరు, ప్రకాశం, కృష్ణ జిల్లాలకు చెందినవారు. వీరిపై మొత్తం 17 కేసులు వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి.ఈ క్రమంలో ఉత్తమంగా



పనిచేసిన డిఎస్పీ, సీఐ, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల మెప్పుకోసం అవినీతిని ప్రోత్సహిస్తే మీ ఉద్యోగాలను ఏ నాయకుడు కాపాడలేరు!

**ఉదాహరణ గృహ నిర్మాణాల శాఖ అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లాల పీడీ లు**

**టి ఎల్ వెంకటేష్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి**



**అన్నమయ్య ప్రజా జ్యోతి జూలై 15** అన్నమయ్య జిల్లాలో కొంతమంది జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రాజకీయ నాయకుల మెప్పుకోసం అవినీతి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారు ఈమధ్య కాలంలోనే అనేక సంఘటనలు మన అన్నమయ్య జిల్లాలో వెలుగు చూశాయి కొన్ని సంఘటనలో ఆధారాలతో సహా జిల్లా అధికారులకు సమర్పించి విన్నవిచ్చుకున్న వాటి మీద కనీసం విచారించకుండా కాలయాపన చేస్తున్నారు వాస్తవాలు అనేటివి జిల్లా అధికారులకు తెలిసిన కళ్ళు మూసుకుని ఉన్నారు మీరు కళ్ళు మూసుకుని ఉండండి స్పందించడానికి రాష్ట్ర అధికారులు లేరా వారిని మేము సంప్రదించి లికిత పూర్వకంగా ఫిర్యాదులు చేయలేమా?వారిని మీరు ప్రసన్నం చేసుకుంటే గౌరవ న్యాయస్థానాలు ఉన్నాయి అనే మాట మర్చిపోకండి.ఇకనైనా మీరు కష్టపడి సంపాదించుకున్న ఉద్యోగాలను ఏ ఒక్క రాజకీయ నాయకుని మెప్పుకోసం తాకట్టు పెట్టొద్దండి

## విస్తృతస్థాయి సమావేశం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ:

ముదునూరి ప్రసాద్ – కృష్ణంరాజు




**కాకినాడ జూలై 15 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** భీమవరం వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసాపురం ఇంచార్జి ముదునూరి ప్రసాద్, పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. భీమవరం నియోజకవర్గ ఇంచార్జి చినిమిల్లి వెంకట రాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముదునూరి ప్రసాద్ మాట్లాడుతూ,బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అంటూ టీడీపీ పాలనను విమర్శించారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కావూరు శ్రీనివాస్, జిల్లా, మండల స్థాయి నాయకులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బి. కొత్తకోటలో సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర




**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 15** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకల్లో భాగంగా ప్రపంచ శాంతి కోసం భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర తేదీ 16-07-2025 బుధవారం బి. కొత్తకోట పట్టణానికి చేరుకోనుంది. ఈ రథం బి. కొత్తకోట పాశం వీధి సత్యసాయి నగర్ లో వెలసిన భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంనకు బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు చేరుకొని మందిరంలో పూజా కార్యక్రమాల అనంతరం దిగువ బస్టాండ్, బైపాస్ రోడ్డు, రంగు సముద్రం రోడ్డు, జ్యోతి బస్టాండ్, బీరంగి రోడ్డు మరియు మెయిన్ రోడ్ మీదుగా తిరిగి మందిరానికి చేరుకుంటుందని, బి. కొత్తకోట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శేఖర్ బాబు, కమిటీ సభ్యులు డా. వి.వి రెడ్డి, షాజహాన్ బాషా, రిటైర్డ్ హెడ్మాస్టర్ ఆదినారాయణలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీరు విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి 5 దివ్య రథాలు దేశ వ్యాప్తంగా 30 వేల కిలోమీటర్లు మరియు 500 జిల్లాల్లో పర్యటించి భగవాన్ బాబా వారి దివ్య దర్శనాన్ని భక్తులకు అనుగ్రహిస్తూన్నాయని, ఈ రథయాత్ర బి. కొత్తకోట కు రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కావున భక్తులు పెద్ద ఎత్తున ఈ రథయాత్రలో పాల్గొని స్వామివారి అనుగ్రహా, ఆశీస్సులు అందుకోవలసినదిగా కోరారు.

## భిక్షాటనతో మునిసిపల్ కార్మికుల నిరసన సమస్యలు పరిష్కారమయ్యేంతవరకూ సమ్మె కొనసాగింపు





**బాపట్ల జూలై 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె నాలుగో రోజుకు చేరినప్పటికీ ప్రభుత్వ స్పందన లేకపోవడంతో మంగళవారం వారు భిక్షాటనతో నిరసన తెలిపారు. బాపట్ల పట్టణంలో మునిసిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వీధుల్లో తిరుగుతూ కార్మికులు భిక్షాటన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు కె. శరత్ మాట్లాడుతూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం మరింత ఉధృతమవుతుంది అని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం కార్మిక హక్కులను విస్మరిస్తోందని, ఇదే కొనసాగితే పట్టణ సేవలను నిలిపివేయాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు.సమ్మెలో యూనియన్ నాయకులు రత్నం, నాని, మురళీకృష్ణ, హరిబాబు, సామిరెడ్డి, ప్రమీల, నరేష్, వీరయ్య, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 1557 లోని భూమిని ఎన్టీఆర్ గృహాలకు కేటాయించాలని రితీష్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించిన సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు

**బద్వేల్ జూలై 15 (ప్రజా జ్యోతి న్యూస్)** గోపవరం మండలం సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న 1557 సర్వేనెంబర్ లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్టీఆర్ గృహాలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బద్వేల్ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డిని మంగళవారం నాడు వారి పార్టీ కార్యాలయం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారి పక్కనే గోపవరం మండల పరిధిలోని భూమిని పరిశ్రమలకు కేటాయించడంతో సెంచరీ లాంటి పరిశ్రమలు రావడంతో బద్వేలు నియోజకవర్గంలోని అనేకమంది యువత,కార్మికులు తమ జీవనోపాధి నిమిత్తం బద్వేల్ పట్టణంలోని బాడుగ ఇళ్లలో నివాసాలు ఉంటూ తమకు వస్తున్న అరకొర వేతనాలతో బాడుగలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు గత ప్రభుత్వం ఎత్తైన కొండల్లో నివాస గృహాలు కేటాయించడంతో అక్కడికి వెళ్లలేక చాలామంది పేదలు తమకు ఇచ్చిన పట్టాలను తిరిగి ఇచ్చారని, మరోవైపు అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డుల విభజన జరగకపోవడంతో ఇరవై శాతం పైగా ప్రజలు అర్హులైనా కూడా అనర్హులుగా తేల్చబడుతున్నారని ఇటువంటి వారందరికీ తక్షణమే గోపవరం మండలంలోని సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న సర్వే నెంబర్ 1557 లోని 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలోని వారికి రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు కేటాయించి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసి ఆదుకునేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డిని వారి కార్యాలయంలో కలిసి కోరడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన రితీష్ రెడ్డి త్వరగా చర్యలు తీసుకునేలా చూస్తానని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య నియోజకవర్గ పార్టీ నాయకులు రామరాజు, కే బాబు, విజయరావు, నారాయణ, చంద్రపాల్, జయరామరాజు, పాండు, చెన్నయ్య, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

ఈనెల 18న జరిగే 5వ జిల్లా మహా సభను జయప్రదం చేయాలి.
భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండా సూరిబాబు పిలుపు.



**పోడూరు / ఆచంట, జులై 15,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ను పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండా సూరిబాబు పిలుపు నిచ్చారు . ఈనెల 18వ తేదీన భీమవరంలో జరగనున్న జిల్లా డెల్టా బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆచంటలో మంగళవారం మహాసభల కరపత్రన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశాయన్నారు.ఈ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు, కార్మికుల పిల్లలకు, కుటుంబాలకు అనేక సదుపాయాలతో పథకాలు అమలు చేశారన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతకాలంలో ప్రభుత్వాలు ఈ సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అమలు చేయవలసిన అనేక క్లైములు పెండింగ్లో ఉన్నాయని వాపోయారు. కార్మికులకు ఉపాధిని కాపాడాలని, ప్రమాదాలకు గురైన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి వివిధ వృత్తుల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల్ని కదిలించి ఉద్యమించేందుకు, అవసరమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఈ మహాసభలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, మండల నాయకులు కేత నాగాంజనేయులు, పూసల ఏడుకొండలు, బుల్లబ్బాయి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, విగ్నేశ్వరుడు, సత్యనారాయణ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలో జరుగు 25వ కడప జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి పిలుపు

**బద్వేల్ జూలై 15 (ప్రజా జ్యోతి న్యూస్)** కార్మికవర్గ పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ కడపజిల్లా 25 వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లేవాకు నాగ సుబ్బారెడ్డి జిల్లా కార్మికవర్గానికి పిలుపునిచ్చారు ఈరోజు బద్వేల్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కడప జిల్లా సమగ్ర అభివృద్ధికై, జిల్లాలోని సాగునీటి, త్రాగునీటి ప్రజెక్టులకై, పరిశ్రమల స్థాపకై ఈనెల జూలై 22 నుండి 24 వరకు బద్వేల్ పట్టణంలో కడప జిల్లా 25వ మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభలో వాటిసాధనకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని అన్నారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా సోమశిల బ్యాక్ వాటర్ ను బద్వేల్ నియోజకవర్గానికి సాగునీరు తాగునీరుగా అందించాలని మరియు సెంచరీ ఫ్యాక్టరీలో కడప జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగులందరికీ కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మరియు రాష్ట్రంలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పక్కా ఇండ్లుతో పాటు 5 లక్షలరుపాయలు మంజూరు చేయాలని, కడపజిల్లాలో మూడు మార్లు శంకుస్థాపన చేసిన ఉక్కుపరిశ్రమ పనులు వెంటనే ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యల సాధన కోసం కార్యాచరణ రూపొందించి దీర్ఘకాలిక పోరాటలకు సిద్ధమవుతారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ మస్తాన్, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పివి రమణ, పట్టణ కార్యదర్శి నాగేష్, లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు రవీంద్ర, మున్సిపాలిటీ ఎలక్ట్రీషన్ వర్కర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ మీటర్లు మాకొద్దు పాతమీటర్లే ముద్దు.






స్మార్ట్ మీటర్ పోరుబాట మోటార్ సైకిల్ యాత్రలో స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రజలు తిరస్కరించాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ పిలుపు.

**పోడూరు / ఆచంట, జులై 15,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్మార్ట్ మీటర్స్ మాకొద్దు, పాతమీటర్లే ముద్దు. ప్రీ పెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించకుండా ప్రజలు తిరస్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు తిరస్కరించాలని విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని కోరుతూ మంగళవారం ఆచంట మండలంలో ఆచంట, పెద్ద పేట, చెమ్మచెరువు, మానేవారిపాలెం, బాలం వారి పాలెం, శేషమ్మ చెరువు, వంకతాళ్ల చెరువు, పద్మనాభం చెరువు, తూర్పు పాలెం, కోనపోతు గుంట మీదుగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆచంట కచేరి సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వద్దు పగలగొట్టండని చెప్పి కోర్టులో కేసులు వేసిన టిడిపి నేతలు ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి అనేక రూపాల్లో విద్యుత్ చార్జీలు పెంచుతున్నారని ధ్వజమెత్తారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని ప్రజలు వినియోగించిన విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ మళ్ళీ సర్ చార్జీల పేరుతో రెండోసారి వసూలు చేయడం మానుకోవాల న్నారు . రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అదాని కోసం పని చేస్తుందని ఆరోపించారు. పరిశ్రమలో వాణిజ్య సముదాయంలో చిరు వ్యాపారులకు బిగించారని ఇప్పుడు అపార్ట్మెంట్లు ప్రజల మీద అదనపు బారాలు పడే విద్యుత్ స్మార్ట్ మీటర్లు తిప్పుకొట్టాలని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన ప్రజా వ్యతిరేక భారాలను ఈ ప్రభుత్వం అమలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుండగా పుండు మీద కారంకారం చల్లినట్లు బడా కార్పొరేట్లకు సంపద ను కూడ పెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున కరెంటు సంస్కరణ పేరుతో ప్రజలను దోపిడీ చేయడానికి తీవ్రంగా నిరసించారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు పెట్టుకున్న వ్యాపారస్తులు విద్యాసంస్థలు చిన్న చితక పరిశ్రమలు వృత్తిదారులు స్మార్ట్ మీటర్ల బిల్లులు భరించలేక తీవ్ర ఆవేదనకు గురవుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమీకరణాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలను నిలువు దోపిడీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపంలో అవకాశం కల్పించడం ఘోరమని విమర్శించారు. గతంలో కరెంట్ బిల్లు కట్టడానికి ఇబ్బంది ఉన్న ప్రజలకు 15 రోజుల గడువు ఇచ్చే వారిని ఇప్పుడు అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. ప్రతిపక్షం లో ఉండగా లోకేష్ స్మార్ట్ మీటర్లు వేస్తే పగలగొట్టండి అన్న మీరు అధికారంలోకి వచ్చి స్మార్ట్ మీటర్లు బిగించడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, పోడూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, బత్తుల విజయకుమార్, తలుపురి బుల్లబ్బాయి, ఎస్ వి ఎన్ శర్మ, సిర్రా నరసింహామూర్తి, కుసుమే జయరాజు, గుత్తుల రంగారావు, బండి రంగారావు, గెద్దాడ త్రిమూర్తులు,, కొండేటి రాఘవులు, సిర్రా విగ్నేశ్వరుడు, వర్ధనపు శ్రీరాములు,మానుకొండ వీర్రాజు, గెద్దాడ త్రిమూర్తులు, ఉన్నమట్ల పద్మారావు, గెద్దాడ వెంకటేశ్వరరావు, పిచ్చెట్టి సత్యనారాయణ, చదలవాడ చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిహార్‌లో ఓటరు జాబితాల పరిశుద్ధీకరణలో పారదర్శకత




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఎన్నికల కమిషన్ డిల్లీ లో నిర్వహించిన అన్ని పార్టీల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారు బృందంతో పాల్గొన్నారు. బిహార్‌లో ఓటరు జాబితాల పరిశుద్ధీకరణలో పారదర్శకత పాటించాలి, సున్నిత వర్గాల ఓటు హక్కులు కోల్పోకుండా చూడాలంటూ పలు అంశాలపై ఈసీకి టీడీపీ స్పష్టమైన సూచనలు చేసింది. టీడీపీ బృందంలో లావు శ్రీకృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు, శబరి,రాష్ట్ర పి. యూ .సి చైర్మెన్ ,ఆమదాలవలస ఎమ్మెల్యే ,కూన రవికుమార్, జ్యోత్స్న పాల్గొన్నారు.ద

## పాతపట్నం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆవేటి వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..



**పాతపట్నం జూలై 15 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో వెలిసియున్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు ఆవేటి వారోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాతపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల బాబి, పట్టణ అధ్యక్షులు సతీష్, సీనియర్ కార్యకర్త పెద్దింటి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు వారి స్వగ్రామంలో ఆతిథ్యం స్వీకరించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ..

## పాతపట్నం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు ఆవేటి వారోత్సవాల్లో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు...





**పాతపట్నం జూలై 15 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో వెలిసియున్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు ఆవేటి వారోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు. ఆయనతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు, అనుమంచిపల్లి దుర్గాప్రసాద్, లోకు, చందు బిజెపి కార్యకర్తలు,పాల్గొన్నారు..


## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తక్షణమే త్రాగునీరు బోరు రిపేర్



**లక్కిరెడ్డిపల్లి జూలై 15(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి దిన్నె పాడు గ్రామంలో బెస్తపల్లిలో గత కొంతకాలంగా త్రాగునీరు లేక ఇబ్బంది పడుతుంటే ఎవరు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుంటే స్థానిక యువత వైయస్సార్సీపి నాయకులు గజేంద్ర రెడ్డికి గారి కి తెలియజేయగా తక్షణమే సొంత నిధులతో బోరును రిపేర్ చేపించారు . సందర్భంగా మాట్లాడుతూ బెస్తపల్లి ప్రజలు తాగునీరు లేకుండా ఇబ్బందులు పడుతుంటే తక్షణమే దాహం తీర్చిన గజేంద్ర రెడ్డి గారి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప రామచంద్ర జింక రమేష్ వెంకటరమణ లక్ష్మయ్య కృష్ణయ్య మోహన్ బాబు రామాంజులు జింక పవన్ హనుమంతు శీను తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు దంపతులు..



**శ్రీకాకుళం,జూలై,15 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు మంగళవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

# కలెక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉచిత శస్త్ర చికిత్సలు

**ఆచంట ఎంపిడిఓ బి. కృష్ణమోహన్. ఈ సదవకాశాన్ని అవసరత కలిగిన వారు ఉపయోగించుకోవాలి.**

**ఆచంట జులై 15 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని ఆచంట మండలం ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి( ఎంపిడిఓ), బి కృష్ణమోహన్ తెలియజేశారు మంగళవారం ఆచంట మండలం ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు ఎంపీడీవో బి కృష్ణమోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈనెల 21 తారీకున సోమవారం పెనుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆచంట నియోజకవర్గం స్థాయిలో నిర్వహించే కార్యక్రమములో భాగంగా దివ్యాంగుల ఉపకరణాల అర్హత నిర్ధారణ శిబిరంలో శారీరిక,దృష్టిపరంగా వైకల్యం ఉన్నవారికి బ్యాటరీ వాహనాలు, కళ్ళజోళ్ళు కు వివరాలు సేకరణతో పాటు గ్రహణం మొర్రి, వినికిడి సమస్యలు ఉన్నవారికి సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చయ్యే శస్త్ర చికిత్స జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా చేసేందుకు వివరాలు నమోదు చేస్తారని, కాబట్టి ఈ సదా అవకాశాన్ని ఆచంట మండలంలో అవసరత గల దివ్యాంగులను గుర్తించి వారు సద్వినియోగం చేసుకునేలా సచివాలయం సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టామని తెలియజేశారు. అంతేకాకుండా గ్రామాల్లో మౌలిక వసతులు అయినటువంటి సదుపాయాలు అన్ని ప్రాంతాల్లో రోడ్లు డ్రైన్లు వీది దీపాలు నెట్ కనెక్షన్, మరుగుదొడ్లు వంటివి ఉన్నాయో లేదో నిర్ధారించి గ్యాప్ అనాలసిస్ ద్వారా ప్రభుత్వానికి నివేదించే ప్రక్రియ పూర్తి చేయాలని ఆధార్ నమోదు కేంద్రాలు సేవలను అందించాలని, అన్ని సర్వేలను 100% పూర్తి చేయాలని, ఇంటింటికి చెత్త సేకరణ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలను జారీ



చేశారు,పిజిఆర్ఎస్ అర్జీలు సకాలంలో పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.బులి సూరన్న, ఆచంట గ్రామపంచాయతీ సీనియర్ కార్యదర్శి జీవీఎన్ఎల్ నరసింహారావు( నాగబాబు), చంద్రశేఖర్,పెనుమంచిలి గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా నిర్వాహణను బలోపేతం చేయాలి

**ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెంచాలి రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ,**

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఓటర్ల జాబితా నిర్వహణను బలోపేతం చేయడానికి , ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచడానికి ఎన్నికల డిల్లీ లో నిర్వహించిన అన్ని పార్టీల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా సమావేశం అనంతరం రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ ,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ 1982లో ప్రముఖ శ్రీ ఎన్ టి రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ (టిడిపి) ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య విలువలు , ప్రాంతీయ సాధికారతకు మూలస్తంభంగా నిలిచిందన్నారు. ప్రజా-కేంద్రీకృత పాలన, సంస్థాగత సమగ్రత, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యంలో పాతుకుపోయిన వారసత్వంతో, టిడిపి ఎన్నికల నిశ్చితార్థం ద్వారా ప్రజల గొంతును నిరంతరం సమర్థించిందన్నారు. చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో, పారదర్శకత, జవాబుదారీతనం అట్టడుగు స్థాయి పై దృష్టి పెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్ ఎన్నికల స్ఫూర్తి సజీవంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో, ఆయన నిరంతరం అంతర్గత



ప్రజాస్వామ్యాన్ని సమర్థించారని పేర్కొన్నారు. పార్టీ ప్రజల-కేంద్రీకృతంగా మారుతున్న ఆకాంక్షలకు ప్రతిస్పందించేలా చూసుకున్నారన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ చాలా కాలంగా రాజకీయ అవగాహన , పౌర బాధ్యతకు నిలయంగా ఉందన్నారు. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికలలో, రాష్ట్రం రికార్డు స్థాయిలో 81.86% ఓటింగ్‌ను నమోదు చేసిందని,ఇది 2019లో దాని స్వంత సంఖ్య అయిన 80.38%ని అధిగమించిందన్నారు. ముఖ్యంగా, 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో 117 చోట్ల 80% కంటే ఎక్కువ పోలింగ్ నమోదైందని తెలిపారు. ఈ అద్భుతమైన పౌర భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ సగటు 65.79% కంటే దాదాపు 15 శాతం పాయింట్లు ఎక్కువగా ఉంచింది, ఓటర్ల భాగస్వామ్యం మరియు ప్రజాస్వామ్యంలో దాని స్థానాన్ని



పునరుద్ఘాటించిందన్నారు. ఈ బలమైన ప్రజాస్వామ్య సంప్రదాయం , ఎన్నికల ప్రక్రియలో మా దశాబ్దాల అనుభవం ఆధారంగా, తెలుగుదేశం పార్టీ తన అభిప్రాయాలను భారత ఎన్నికల కమిషన్‌కు సమర్పించడానికి సంతోషంగా ఉందన్నారు. ఈ సూచనలు మన ఓటర్ల ఆకాంక్షలను, భారతదేశ ప్రజాస్వామ్య చట్రాన్ని బలోపేతం చేసే విస్తృత లక్ష్యాన్ని ప్రతిబింబిస్తాయని విశ్వసిస్తున్నామన్నారు. ఎలక్టోరల్ రోల్ వెరిఫికేషన్‌ను బలోపేతం చేయడం క్రమరహితాలను గుర్తించడానికి కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ కింద వార్షిక మూడవ పక్ష ఆడిట్‌లను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి పల్లా శ్రీనివాసరావు ,లావు శ్రీకృష్ణ దేవరాయలు , దగ్గుమల్ల ప్రసాద రావు ,శబరి , జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.

# ముకుందాపురంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.






**మెలియాపుట్టి జూలై 15 ప్రజా జ్యోతి న్యూస్** మెలియాపుట్టి మండలం, ముకుందాపురం గ్రామంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి "బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు "సూపర్ సిక్స్" వంటి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారని, అయితే సంవత్సర కాలం గడిచినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని అన్నారు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం





**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సారవకోట మండల టీడీపీ అధ్యక్షుడు "కత్తి'రి"**

**సారవకోట, జూలై 15, ప్రజా జ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సుపరిపాలని అందుతోందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు. సారవకోట మండలం'లో కిన్నెరవాడ, అలుదు, బుడితి, భద్రి, సవరద్దపనస, అంగూరు, చీడిపూడి తదితర గ్రామాల్లో 'సుపనిపాలనలో ఏడాది కార్యక్రమాన్ని' స్థానిక నాయకులతో స్వయంగా ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కత్తి'రి మాట్లాడుతూ. ప్రజాసంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ఏడాదిగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమమే. ధ్యేయంగా ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూరించి వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరాల్లో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం సరిచేస్తూ ప్రజలు సంక్షేమం కోసం పనిచేస్తోందని అన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పట్ట ఉమామహేశ్వరావు, పొన్నాన శంకరరావు, సారవకోట రామారావు, మట్ట గోవింద, చల్ల ఆనంద,గొల్లంగి మోహనరావు, తర్ర లచ్చుమ్, కొల్లం అప్పారావు,ఇప్పిలి అశోక్, పొన్నాన యుగంధర్ జనసేన నాయకులు తంగి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పలాస జీడిపప్పుకు జాతీయ గౌరవం:

**కేంద్ర మంత్రి రామ్మోహన్‌ను కలిసిన కలెక్టర్..**



**న్యూఢిల్లీ జూలై 15 ప్రజాజ్యోతి న్యూస్..** శ్రీకాకుళం ఘనతను ఢిల్లీకి తీసుకెళ్లిన కలెక్టర్: కేంద్ర మంత్రి రామ్మోహన్ ప్రశంస పలాస జీడిపప్పుకు లభించిన జాతీయ స్థాయి ఉత్తమ ఓడీఓపి (ఓడిఓపి) అవార్డు శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఢిల్లీకి చేర్చింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో కలెక్టర్, పలాస జీడిపప్పుకు అవార్డు రావడానికి గల కారణాలను, ఎంపిక ప్రక్రియను మంత్రికి వివరించారు. జిల్లాలో ఉద్యాన అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్ల పురోగతి గురించి కూడా ఆయన వివరాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు, ఈ అవార్డు శ్రీకాకుళం జిల్లా రైతులు, అధికారుల ఉమ్మడి కృషికి నిదర్శనమని ప్రశంసించారు. "మన రైతులు పండించిన పంటకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం మనందరికీ గర్వకారణం," అని అన్నారు. తన స్వంత జిల్లా అయిన శ్రీకాకుళం జిల్లాకు భవిష్యత్తులో అన్ని రంగాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశం జిల్లా ప్రగతికి, జాతీయ స్థాయిలో గుర్తింపుకు ఒక కొత్త మైలురాయిగా నిలిచింది.

## నిరుపేద ఉపాధ్యాయ కుటుంబానికి ఆర్థిక భరోసా

**మానవత్వం చాటిన కళింగాంధ్ర యూత్ అసోసియేషన్**

**పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం , లక్ష్మీపేట గ్రామానికి చెందిన మొకర్ చిన్నప్పలనాయుడు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. ఈ విషయాన్ని స్థానిక కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ సభ్యురాలు ఎస్ సోనియా అసోసియేషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ అధ్యక్షులు సనపల రామకృష్ణ ఆధ్వర్యంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పైడి నవీన్, గ్రామ సర్పంచ్ రేగిడి లక్ష్మి చేతుల మీదుగా చిన్న అప్పలనాయుడు సతీమణి స్వప్నకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత స్థితిగతులను వారు అడిగి తెలుసుకున్నారు. తమ అసోసియేషన్ ద్వారా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా నవీన్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేగిడి లక్ష్మీ మాట్లాడుతూ ఒంటరి నిరుపేద మహిళకు కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ ఆర్థిక చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు , ఎన్ఆర్ఐ విభాగం అధ్యక్షుడు పేడాడ అమర్దీప్, సిగురుపల్లి నరసింహరావు, పూజారి సదానంద రావు,సీపాన రమేష్ కుమార్, చింతాడ లింగరాజు , డిల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.


## ఆవేటి వారోత్సవాలు సందర్భంగా భక్తులకు మంచినీటి సరఫరా చేసిన బిజెపి నాయకులు..



**పాతపట్నం జూలై 15, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీ నీలమణిదుర్గ అమ్మవారి ఆవేటి వారోత్సవాలు సందర్భంగా పాతపట్నం బీజేపీ ఆధ్వర్యంలో "మంచినీటి సరఫరా " సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఈ వారోత్సవాలు లో భక్తులు భారీగా, వేల సంఖ్యలో తరలి వచ్చారు. అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు వచ్చిన భక్తులందరకి త్రాగడానికి మంచినీటి సర్వర ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమం లో పాతపట్నం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి,,జిల్లా జనరల్ సెక్రటరీ సలాన రాఘవ,మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు , మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ధన్నానా మదన్ ,భూపతి, నారాయణ, కొత్తూరు మండల అధ్యక్షులు భాస్కరరావు, కాపలా దమయంతి, పనుకు సూర్యనారాయణ, లోకు, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోర గోపి, ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గున్నారు..

## కొత్తూరు మండల పిఏసీఎస్ అధ్యక్షుడుగా మాతల గాంధీ..

**పిఏసిఎస్ డైరెక్టర్లగా చోడవరపు రాము, అరుబోలు దశరధ నియామకం..**








**కొత్తూరు జూలై 15 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో బలద గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు మాతల గాంధీ కొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) అధ్యక్షునిగా నియమితులయ్యారు. గతంలో ఈయన కొత్తూరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులుగా కూడా పని చేశారు. అలాగే కొత్తూరు మండల పిఏసిఎస్ డైరెక్టర్లుగా కొత్తూరు గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకులు చోడవరపు రాము, మెట్టూరు గ్రామానికి చెందిన అరుబోలు దశరథలు నియమితులయ్యారు. తమకు ఈ అవకాశం ఇచ్చిన పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కృతజ్ఞతలు తెలుపుతూ,మా మీద నమ్మకంతో మాకు ఇచ్చిన ఈ బాధ్యతను నిస్వార్థంగా నిర్వర్తిస్తామని అధ్యక్షులు మాతల గాంధీతో పాటు డైరెక్టర్లు చోడవరపు రాము, దశరథలు తెలిపారు.

# బదిలీపై వెళ్లిన లెక్చలర్లను ఘనంగా సన్మానం చేసిన... ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 15** విద్యార్థులు అబద్ధం తెలిపారని వారిని అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన బాధ్యత మంచి తరిమితినిచ్చి మంచి ఉత్తీర్ణత సాధించవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదని ఏలూరు మాజీ ఆర్.ఐ. ఓ. చంద్రశేఖర్ బాబు, వ్యాఖ్యానించారు. ఆయన పోలవరం జూనియర్ కళాశాలలో జరిగిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఇదే కాలేజీలో తెలుగు అధ్యాపకుడిగాను మరియు ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ సుదీర్ఘకాలం పనిచేసి బదిలి పై ఆలమూరు వెళ్ళారు . అనంతరం జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వెలసిన ఈ కళాశాల ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉన్నదని ఇక్కడ విద్యార్థులు అందరూ శ్రద్ధతో విద్యను అభ్యసిస్తారని ఎటువంటి వివాదాలకు తావివ్వరని ఆయన మాట్లాడారు సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ కె. సజినీ,మాట్లాడుతూ గతంలో పనిచేసిన చంద్రశేఖర్ బాబు కానీ శ్రీనివాస రావు కానీ ఎంతో ప్రయాసపడి కాలేజీకి రూపురేఖలు తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. అనంతరం శ్రీనివాసరావు ని అధ్యాపకులు అందరూ పూలమాలవేసి దుస్సాలువతో సత్కరించి బహుమతులు అందించారు అనంతరం ఇదే కాలేజీలో హిస్టరీ లెక్చరుగా పనిచేసిన కామేశ్వరి అలాగే ఇంగ్లీషు లెక్చరర్ గా పనిచేసిన చిన్నారి సన్మాన గ్రహీత ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు అందరిని కూడా సమావేశపరిచి మంచి భవిష్యత్తుకే ఏం చేయాలో విద్యార్థులకు శ్రీనివాస్ రావు సూచించారు విద్యార్థులు కొందరు సీనియర్ ఎంపీసీ బైపిసి సిఇసి హెచ్ఇసి విద్యార్థులు శ్రీనివాస్ రావు ని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు నాగరాజు, విజయ్ కుమార్, కాసులు. డాక్టర్,కాసులు. ప్రకాశరావు, సుజాత, గుల్జార్. బేగం, శ్రీదేవి, భవాని రామలక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్ ఐ మహమ్మద్ గౌస్



**గార్లదిన్నె జూలై 15 ప్రజా జ్యోతి న్యూస్** గార్లదిన్నె మండల పరిధిలో ఈ మధ్య కాలంలో జరుగుతున్నటువంటి అధిక రోడ్డు ప్రమాదాల దృష్ట్యా జరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాలను పరిగణలోకి తీసుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య ఆదేశాల మేరకు ఎస్ ఐ మహమ్మద్ గౌస్ స్కూల్ బస్సును తనిఖీలు చేసి స్కూల్ పిల్లల భవిష్యత్తు పట్ల బాధ్యతగా వ్యవహరించి జరుగుతున్నటువంటి ప్రమాదాల పట్ల అటు పిల్లలకు మరియు బస్సు డ్రైవర్ కు అవగాహన కల్పించి డ్రైవర్ స్కూల్ పిల్లలను తరలించే సమయంలో అధిక వేగంగా వెళ్లకుండా పిల్లలను జాగ్రత్తగా తీసుకెళ్లాలని స్కూల్ పిల్లలను స్కూల్ నుండి తరలించే సమయానికంటే ముందే బస్సు యొక్క కండిషన్ ను సరిచూసుకోనీ బస్సులో ఏదైనా లోపం ఉంటే స్కూల్ యాజమాన్యంకు ముందే తెలియజేయాలని పిల్లలను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడం జరిగినది అలాగే స్కూల్ బస్సులో ప్రయాణిస్తున్నటువంటి పిల్లలకు బస్ లో ఏదైనా దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన ఏ ఒక్కరూ భయపడకుండా ఒకరికొకరు సహాయం చేసుకుని ప్రమాదాన్ని ఎదుర్కోవాలని అలాగే బస్సులో ఉన్నటువంటి ఎమర్జెన్సీ ఎగ్జిట్ గురించి కూడా పిల్లలకు అవగాహన కల్పించి ఇలాంటి సమయాల్లో ధైర్యంగా ఉండాలని పిల్లలలో చైతన్యం కలిగించారు . ఈ విషయాన్ని తెలుసుకున్న పిల్లల తల్లిదండ్రులు ఎస్సై మొహమ్మద్ గౌస్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# భోజనం ప్లేట్ కోసుకొని విద్యార్థి చేతికి తీవ్రగాయాలు

**విద్యార్థులని పట్టించుకోని ఎస్ జె పి హై స్కూల్ హెచ్ఎం, పి ఈ టి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి డివైఎఫ్ఐ**





**గుంతకల్లు జులై 15 (ప్రజాజ్యోతి):** పట్టణంలో ఉన్న ఎస్ జె పి హై స్కూల్ నందు మంగళవారం విద్యార్థులు భోజన సమయంలో ప్లేట్ తెగి రామన్న అనే పదవ తరగతి విద్యార్థికి 15 కుట్లు పడడం జరిగింది.తీవ్ర గాయాలు అయినా విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రి లో జాయిన్ చేయించి మాకేం సంబంధం లేదన్నట్టుగా వెళ్లిపోయిన ఉపాధ్యాయులు భోజన సమయంలో విద్యార్థులు ప్లేట్లు తీసుకున్న సమయంలో తోపులాట జరిగి ప్లేట్లు ఒకరు ప్లేటు ఒక లాక్కోవడం వల్ల సమయంలో అక్కడ ఉపాధ్యాయులు ఉండి పర్యవేక్షించుంటే విద్యార్థికి గాయాలయ్యేటివి కావు. విషయం తెలుసుకుని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్ర, నాయకులు వంశీ, కిషోర్ తదితరులు ఉపాధ్యా యులతో మాట్లాడటం జరిగింది.ఉపాధ్యాయులు గాయమైంది మాకేం సంబంధం అని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం గా మాట్లాడటం జరిగింది. హెచ్ఎం ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉంటే ఇలాంటి సంఘటనలు జరిగేటివి కావు ఈ విషయంపై జిల్లా విద్యా శాఖ అధికారులు విచారం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని డివైఎఫ్ఐ నాయకులు సురేంద్రబాబు కోరారు.

# ఐదేళ్లలో చేయని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏడాది లో చేసింది.

**ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట్**

**పోడూరు / పెనుమంట్ర, జులై 15,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** వైసీపీ పాలనలో పింఛన్లు పెంపు వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్ల పాలన పట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఒక్క సంతకంతో పింఛన్లు పెంపు చేసిన ఘనత చంద్రబాబుదేనని పితాని సత్యనారాయణ తనయుడు వెంకట సురేష్ అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నెలమూరు లో సుపరిపాలనకు తొలి అడుగు ఏడాది పూర్తయిన సందర్భంగా గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను 95% పూర్తిచేసి ఇచ్చిన హామీ ను నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలను సంపన్నులుగా చేయాలని ఉద్దేశంతో పి ఫోర్ లక్ష్యమని అన్నారు. త్వరలోనే అన్నదాతలకు అన్నదాత సుఖీభవ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని అన్నారు గత పాలకులు ప్రజా సమస్యలు చెబితే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టేవారని కానీ కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం గుంతలు కూడా పోర్చలేకపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుంతల పూర్చడం తో పాటు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టారని కితాబిచ్చారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ చెబుతున్నారని వెంకట్ సురేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలిసిందని ఎన్నికల కమిషన్ సూచన

**బాపట్ల జూలై 15 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు డా. మధుకర్ గుప్తా సూచించారు. మంగళవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డీలిమిటేషన్, రిజర్వేషన్, ఓటర్ల జాబితా సిద్ధీకరణతోపాటు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా అధునాతన సాంకేతికతను వినియోగించాలని పేర్కొన్నారు. తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని మాట్లాడుతూ, జిల్లాలో 459 పంచాయతీలు ఉండగా ఇప్పటివరకు 426 కు ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ 1తో ప్రస్తుత వార్డుల అధికార కాలం ముగుస్తుందని చెప్పారు.జిల్లాలో 12.6 లక్షల ఓటర్లలో 6.44 లక్షల మంది మహిళలు ఉన్నారని జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్ వెల్లడించారు. ఈ సమావేశంలో గుంటూరు, ప్రకాశం జిల్లా జెడ్పీ సీఈవోలు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.





# శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**(స్వయంప్రతిపత్తి),గుంతకల్లు**

**కామర్స్ విభాగం లొ**

**ఉద్యోగం తొ కూడిన నూతన కోర్సు ప్రారంభం**



**గుంతకల్లు జులై 15 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి(ఎస్.కె.పి.) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) 202526 విద్యా సంవత్సరం నుండి కామర్స్ విభాగంలో బి.కాం (బిఎఫ్ఎస్ఐ) (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) అనే 100% ఉద్యోగం గ్యారెంటి తో నూతన కోర్సు ప్రారంభించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య వెల్లడించారు.ఈ కోర్సు మూడు సంవత్సరాల వ్యవధి గలది.తృతీయ సంవత్సరంలో విద్యార్థులకు గుంతకల్లు పరిధిలోని ప్రముఖ ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకుల్లో స్టైఫండ్‌తో కూడిన అప్రెంటిషిప్ ట్రైనింగ్ కల్పించ బడతాయని పేర్కొన్నారు. కోర్సు మరియు అప్రెంటిషిప్ పూర్తి చేసిన ప్రతీ విద్యార్థులకి, ఆయా బ్యాంకుల్లోనే ఉద్యోగ అవకాశాలు లభించే అవకా శముందని తెలియజేశారు.ఈ కొత్త కోర్సు ప్రారంభం ద్వారా విద్యార్థులు పరిశ్రమలో అనుభవం సంపాదించడంతో పాటు, బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ రంగాలలో నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునే అవకాశముందని కళాశాల కామర్స్ విభాగం సినియర్ అధ్యాపకులు డా. యు..రాఘవేంద్ర ప్రసాద్ తెలియజేశారు.ఈ కోర్సులో ప్రవేశాల కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు కామర్స్ అధ్యాపకులైన ఎన్ ఏ అల్తాఫ్ ను సంప్రదించాలని తెలియజే శారు.

# పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు గా నక్కా వేద వ్యాస శాస్త్రి నియామకం.

**70 సంవత్సరాల తర్వాత ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారికీ ఇవ్వడం ఇదే ప్రధమం.**

**ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపిన శాస్త్రి.**



**పోడూరు / పెనుగొండ, జులై 15,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం, పెనుగొండ కు చెందిన నక్కా వేద వ్యాస శాస్త్రి కి పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు గా మంగళవారం నియమితులైన్నారు. సభ్యులు గా కానూరు వెంకట సత్యనారాయణ, వేంద్ర మురళి నియమితులైన్నారు. పెనుగొండ సోసైటీ ఏర్పడి 70 సంవత్సరాలు కావొస్తున్నా ఇంతవరకు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన ఎవ్యక్తికి పదవి వరించలేదు. ఇప్పుడు ఆ పదివి ని ఎస్సి సామాజిక వర్గానికి ఇవ్వడం ఆ గ్రామ ప్రజలు, వారి కుటుంబ సభ్యులు హార్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణఅని ఆయన వల్ల ఈ పదవి దక్కిందని,కొనియాడారు. ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే సత్యనారాయణ కు రుణపడి ఉంటానని అయన అన్నారు. ఈ పదవి భాధ్యతలు నా భాద్యతగా గౌరవం గా స్వికరించి, రైతులకు నిష్పక్ష పాతిగా వ్యవహారిస్తానని, సోసైటీ వర్గానికి సహకరిస్తానని, సోసైటీ అభివృద్ధి పట్ల నా సాయిసత్తులా సహకరిస్తానని వేద వ్యాస శాస్త్రి తెలిపారు.

# జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర రక్తదాతల విభాగ కన్వీనర్ గా రెడ్ డ్రాప్ రెహమాన్ ఎంపిక



**గుంతకల్లు జూలై 15 (ప్రజా జ్యోతి):** ఆదివారం కడప లోని ఎస్ వి ఇంజనీర్ కళాశాల నందు జనవిజ్ఞాన వేదిక 18 వ రాష్ట్ర మహా సభలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్. వెన్నపూస బ్రహ్మ రెడ్డి, మరియు జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు మహమ్మద్ మియా,జాతీయ నాయకులు ఇస్మాయిల్,రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ రాష్ట్ర కోశాధికారి సనా ఉల్లా మరికొందరు సీనియర్ కార్యదర్శుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది.అందులో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర రక్తదాతల కన్వీనర్ గా గుంతకల్లు కి చెందిన రెడ్ డ్రాప్ రెహమాన్ ని అధ్యక్షులుగా, నెల్లూరు కి చెందిన శ్రీనివాసు లు, ప్రధాన కార్యదర్శిగా,కడప కి చెందిన విశ్వనాథ్, కోశాధికా రిగా విజయనగరం కి చెందిన బైలా రమేష్ రాజు, మరియు రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ గుత్తికి చెందిన రామదాసు, కో కన్వీనర్ గా అనంతపురం కి చెందిన తరిమల రాజు ను మరి కొంతమంది మందికి వివిధ కార్యదర్శులు ఎంపిక చేయడం జరిగింది.

# శ్రీ విజేత లో దుర్గాబాయి దేశముఖ్ జయంతి



**తాళ్లపూడి, జూలై 15, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రామహిళాసభస్థాపకురాలు దుర్గాబాయి దేశముఖ్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం శ్రీ విజేత హై స్కూల్ లో నిర్వహించారు. విద్యార్థులు దుర్గాబాయి దేశముఖ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ కరుణ దుర్గాబాయి దేశముఖ్ జీవిత చరిత్ర ను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్, ఉపాధ్యాయులు నిస్సి, సాయి లత, కరిష్మా, వెంకట రాజు, ఆలీ, సలోమి, మేరీ కిరణ్మయి, చంద్రిక తదితరులు పాల్గొన్నారు

# గణితం పట్ల భయాన్ని పోగొట్టాలి విద్యార్థులకు ఆసక్తికరంగా అర్థమయ్యేలా బోధించాలి

గణితం క్లబ్ ప్రారంభం సందర్భంగా
డీఈవో సుబ్రహ్మణ్యం వెల్లడి




**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 15** గణితం పట్ల విద్యార్థులకు ఉండే భయాలను పోగొట్టడానికి గణితం క్లబ్బులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. మంగళవారం మధ్యాహ్నం డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, కేదార్నాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రామానుజన్ మ్యాథ్స్ క్లబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మరింత ఆసక్తికరంగా, అర్థమయ్యేలా సరళ పద్ధతిలో బోధించడానికి నూతన విధానాలను గణిత ఉపాధ్యాయులు అనుసరించాలన్నారు. ఇందుకు గణిత ఆటలు, పజిల్స్, క్విజ్‌లు వంటివి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వంటి వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని సమస్య పరిష్కార నైపుణ్యాలు, తార్కిక ఆలోచన, విమర్శనాత్మక ఆలోచన వంటి వాటిని విద్యార్థులలో పెంపొందించాలన్నారు. అనంతరం డైట్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ డైట్ ఒక ప్రయోగశాలగా బోధనాభ్యసనలో వినూత్న విధానాలను రూపొందించడం జరుగుతూ ఉందన్నారు. మెరుగైన ఫలితాల సాధన దిశగా డైట్ అధ్యాపకులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి జనార్దన్, ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ బాబు, అధ్యాపకులు వెంకట సుబ్బారెడ్డి, వైసీ రెడ్డిప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు నచ్చేలా..జనం మెచ్చేలా కూటమి పాలన

ప్రజా జ్యోతి విలేకరి బి ఎస్ వి ప్రసాద్
ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

**కాకినాడ జిల్లా** ప్రత్తిపాడు నియోజకవర్గం శంకవరం మండలం రాష్ట్రంలో కూటమి పాలన అన్ని వర్గాలకు నచ్చేలా.. జనాలు మెచ్చేలా సుపరిపాలన సాగుతుందని ఎమ్మెల్యే సత్య ప్రభ పేర్కొన్నారు మండపం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారం చేశారు ఒకపక్క ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం వివరిస్తూనే ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుంటూ మై- టిడిపి యాప్ లో వివరాలు పొందుపరిచారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా. కూటమి ప్రభుత్వం ఏడాది అభివృద్ధి ఎలా ఉంది అంటూ ప్రచారం సాగించారు కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని పలువురు ఎమ్మెల్యేకు వివరించారు ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి కూటమి ప్రభుత్వం అద్వితీయ పాలన అందించి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల మన్ననలు అందుకుందని ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆత్మీయ పలకరింపుల మధ్య సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఆద్యాంతం కొన సాగించారు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఏడాది కూటమి పాలనలో ప్రజల మంచి కోసం అందించిన సంక్షేమ పథకాలు నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచార కరపత్రాలు అందించారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజానీకానికి ఎమ్మెల్యే సత్య ప్రభ భరోసా ఇచ్చారు ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన పాలన దిశగా ముందడుగు వేస్తోందన్నారు సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు



అనునిత్యం కృషి చేస్తున్నానన్నారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని వచ్చే ఆగస్టు 15 న ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్ వెన్న శివ బద్ది రామారావు బొమ్మిడి సత్తిబాబు రజాల చిట్టిబాబు మండపం టిడిపి నాయకులు పొలం చిన్న పోలం పద్మ ఊటుకూరి బాబులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

**రామాపురం ప్రజా జ్యోతి జూలై 15** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో ఈరోజు రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు నూతన కమిటీ సమావేశం వేశారు ఈ కమిటీకి అధ్యక్షులుగా నవీన్ కుమార్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా చెన్నూరి అన్నయ్య ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ భాష ఉపాధ్యక్షుడుగా సయ్యద్ అన్వర్ సహాయ కార్యదర్శిగా నాగయ్య కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల గురించి వారితో తెలియజేశారు అన్నమయ్య జిల్లా అన్ని జిల్లాల కంటే కూడా ఎనుకుబడిన జిల్లా ఏదన్నా ఉన్నదా అంటే ఒక అన్నమయ్య జిల్లా అని చెప్పుకోవలసిన విషయం ఉంది దాదాపుగా రవి సీజన్లో పెట్టిన పంటలు ప్రతి ఒక్క పంట కూడా దిగుబడి రాక ఆర్థిక ఇబ్బందుల వలన తగిన గిట్టుబాటు ధర లేక ఘోరంగా విఫలం అయ్యారు రైతులు మనం రైతు సంఘం గా కూటమి ప్రభుత్వానికి ఒకటే తెలియజేస్తున్నాం ఖరీఫ్ సీజను కూడా దాదాపుగా రెండు నెలలు అయింది ఇంతవరకు ఈ జిల్లాలో ఎక్కడెకనే వర్షం పడడం లేదు అరకురా వడ్లు తీసుకుపోయి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు ఈ కర్రీఫ్ సీజన్ కూడా ఇబ్బంది పడే అవకాశం ఎక్కువగా ఉంది ఇప్పటికైనా రైతులకు ఏ సహాయసహారాలు అందించాలని ప్రభుత్వం ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉంది అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఈ నెలలో రైతు అకౌంట్లకు జమ చేసి నష్టపోయిన ప్రతి ఒక్క పంటకు కూడా నష్టపరిహారం



అందజేసి ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ 90%తో విత్తనాలు కానీ వెరువులు కానీ మందులు కానీ ప్రతి ఒక్కటి కూడా రైతులకు అందే విధంగా ప్రభుత్వం సహాయసహారాలు అందించాలని మేము రైతు సంఘం గా కూటమి ప్రభుత్వానికి మరొకసారి తెలియజేస్తున్నాం

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ మరియు మొక్కలు నాటే కార్యక్రమం


సమాజ సేవకు ప్రతి ఒక్కరు ముందుకు
రావాలి అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్
మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం
రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**వీరబల్లి ప్రజా జ్యోతి జూలై 15** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీరబల్లి మండల కేంద్రంలో ఉండే మోడల్ ప్రైమరీ స్కూల్ లో వీరబల్లి వాస్తవ్యులు నాగరాజ ఆర్థిక సహాయంతో పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ తెలిపారు. అనంతరం దాత వీరబల్లి వాస్తవ్యులు నాగరాజ మాట్లాడుతూ నా సొంత ఊరిలో నేను చదువుకున్న మోడల్ ప్రైమరీ స్కూల్ లో నా వంతుగా ఈరోజు పిల్లలకు నోట్ బుక్స్,పెన్స్,పెన్సిల్స్ పంపిణీ చేసి,అనంతరం మొక్కలు నాటినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు, లయన్ యస్.షంషీర్ వలి ,లయన్ టి. రామాంజనేయులు, స్కూల్ టీచర్స్ రెడ్డప్ప రెడ్డి,శివరామరాజు, చెన్నకృష్ణ, నాగేంద్ర మణి పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాలతో జిల్లాలో వాహనాల తనిఖీలు..

**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 15** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా ఈవిటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు



దూరంగా ఉండాలని సూచించారు. వాహనాల పైన ఎవరు కూర్చోరాదని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ



ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు సూచనలు చేశారు

## దొంగ వాహనాలు ధ్రువపత్రాలు లేని వాహనాలు క్రయవిక్రయాలు జరిగితే అటువంటి వాహనాలు సీజ్ చేయడం

జరుగుతుంది,........ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ



**బూర్జ( ప్రజా జ్యోతి)** మండలంలోని సింగనపాలెం గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాటన్ సెర్చ్ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ సరైన ద్రవ పత్రాలు లేని వాహనాలను క్రయ,విక్రయాల జరిగిన, వాహనాలు నడిపిన అటువంటి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని . అనుమతులు లేకుండా ఎక్కడైనా మద్యం క్రయ,విక్రయాలు జరిపిన వారిని పట్టుకుని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని . ఈ ఆపరేషన్ లో మొత్తం పది ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సబ్ ఇన్స్పెక్టర్ ఎం.ప్రవళిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం



**రామాపురం ప్రజా జ్యోతి జూలై 15** సుద్దమల్ల గ్రామం కాలనీ లో రాష్ట్ర మంత్రివర్యులు రాంప్రసాద్‌బిరెడ్డి గారి ఆదేశానుసారం లక్ష్మీప్రసాద్‌బిరెడ్డి గారు మౌర్యబిరెడ్డి గారి సూచనల మేరకుసుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ కూటమి ప్రభుత్వం చేసిన మేలును డోర్ టు డోర్ ప్రచారం పెంచి ఇస్తున్న పెన్షన్లు, చదివే పిల్లలు అందరికీ ఇచ్చిన తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు , అన్నదాత సుఖీభవ, ఇళ్లు నిర్మాణం,గురించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి , బూత్ కో కన్వీనర్ లు ప్రసాద్ రెడ్డి మరియు శ్రీరాములు నాగరాజు,నాగభూషణం రెడ్డి , కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## పిల్లల భద్రతపై అవగాహన కల్పించిన శక్తి బృందం

శక్తి యాప్ ప్రతి మహిళా వద్ద ఉండాలి : ఎస్ఐ అనిత




**బాపట్ల జూలై 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల హెడ్‌క్వార్టర్ శక్తి బృందం ఎస్ఐ అనిత నేతృత్వంలో మంగళవారం కొండుబోట్లవారి పాలెంలోని ఉమ్మారెడ్డి వెంకాయమ్మ జడ్పీహెచ్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మహిళల భద్రతకు శక్తి యాప్ కీలకంగా పనిచేస్తోంది. అత్యవసర సమయంలో బటన్ నొక్కితే వెంటనే పోలీసుల సహాయం లభిస్తుంది అని చెప్పారు. శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 ద్వారా 24 గంటలపాటు సహాయం అందుబాటులో ఉంటుందని వివరించారు.విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాల పై అవగాహన కల్పించిన ఆమె, చట్ట విరుద్ధంగా జరిగే ఏదైనా ఘటనను 100 లేదా 112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శక్తి బృంద సభ్యులు వేణు, ముని బాబు, జానకి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పురోగతి సూచిక వర్షన్ 2.0ఫినాన్సియల్ ఇయర్ 2023 - 24 శిక్షణకార్యక్రమం

.2025-26 అన్నమయ్య జిల్లా వారి శిక్షణ శిబిరం




**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 15** మండల ప్రజా పరిషత్ కార్యాలయం రాయచోటి నందు ఈరోజు న పంచాయతీ పురోగతి సూచిక వర్షం 2.0 ఫైనాన్షియల్ ఇయర్ 2023 - 24 ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా, రాయచోటి వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, జిల్లాస్థాయి అధికారులు శ్రీ వి లక్ష్మీపతి గారు శ్రీమతి ఏ రాధమ్మ గారు శ్రీ వెంకటరత్నం గారు .దయాకర్ రెడ్డి గారు శ్రీ జి నారా శివ నారాయణ గారు శ్రీ కే సుబ్రహ్మణ్యం గారు శ్రీ బి సత్యనారాయణ గారుజిల్లాలోని 30 మంది ఎంపీడీవోలు, 30 మంది పంచాయతీ కార్యదర్శులు, 30 మంది డిజిటల్ అసిస్టెంట్లు మరియు కడప, చిత్తూరు సిబ్బంది పాల్గొన్నారు పంచాయతీ పురోగతి సూచిక 2.ఓ ఫైనాన్షియల్ ఇయర్ 2023- 24 లో భాగంగా 2025- 26 ఫైనాన్షియల్ ఇయర్ కి గాను, పంచాయతీ పురోగతి ప్రణాళిక తయారు చేయుటకు జిల్లాలోని అందరు లు 30 మంది, పంచాయతీ సెక్రటరీలు 30 మంది, డిజిటల్ అసిస్టెంట్ లు 30 మంది జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అయినది.. తదుపరి శిక్షణ పొందిన వీరూ మండల స్థాయిలో 17/7/ 20 25వ తేదీ అన్ని లైన్ డిపార్ట్మెంట్ లకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది...

## జనం మెచ్చేలా కూటమి పాలన

ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



**అన్నవరం జులై 15 ప్రజాజ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంకవరం మండలం రాష్ట్రంలో కూటమి పాలన అన్ని వర్గాలకు నచ్చేలా.. జనాలు మెచ్చేలా సుపరిపాలన సాగుతుందని ఎమ్మెల్యే సత్య ప్రభ పేర్కొన్నారు మండపం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారం చేశారు ఒకపక్క ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం వివరిస్తూనే ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుంటూ మై- టిడిపి యాప్ లో వివరాలు పొందుపరిచారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా. కూటమి ప్రభుత్వం ఏడాది అభివృద్ధి ఎలా ఉంది అంటూ ప్రచారం సాగించారు కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని పలువురు ఎమ్మెల్యేకు వివరించారు ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి కూటమి ప్రభుత్వం అద్వితీయ పాలన అందించి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల మన్ననలు అందుకుందని ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆత్మీయ పలకరింపుల మధ్య సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఆద్యాంతం కొన సాగించారు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఏడాది కూటమి పాలనలో ప్రజల మంచి కోసం అందించిన సంక్షేమ పథకాలు నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచార కరపత్రాలు అందించారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజానీకానికి ఎమ్మెల్యే సత్య ప్రభ భరోసా ఇచ్చారు ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన పాలన దిశగా ముందడుగు వేస్తోందన్నారు సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అనునిత్యం కృషి చేస్తున్నానన్నారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని వచ్చే ఆగస్టు 15 న ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్ వెన్న శివ బద్ది రామారావు బొమ్మిడి సత్తిబాబు రజాల చిట్టిబాబు మండపం టిడిపి నాయకులు పోలం చిన్న పోలం పద్మ ఊటుకూరి బాబులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగం పేర్కొన్న విధంగా ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు




**శ్రీకాకుళం, జూలై 15 ప్రజా జ్యోతి న్యూస్..** విద్యాలయాలలోనే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను రాజ్యాంగ కల్పించిన రిజర్వేషన్ అవకాశాలను గిరిజనులకు అందేలా చూడాల్సి వుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు.శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్లలోని డాక్టర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో అధ్యాపకులు, సిబ్బందితో విశ్వ విద్యాలయంలో రిజర్వేషన్ అమలుపై సమీక్షించారు.రోస్టర్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని విశ్వ వాద్యాలయం అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు తమ విభాగాలలో రిజర్వేషన్ అమలు తీరును చైర్మన్ కు వివరించారు. ఎస్టీ సామాజిక వర్గ అధ్యాపకులు గతంలో తమ జీతాల విషయంలో ఎదుర్కొన్న సమస్యలను చైర్మన్ తెలిపారు.అలాగే తమకు ప్రత్యేకంగా విద్యార్థులు హాస్టల్ అవసరమని, స్కాలర్ షిప్పులు కూడా రావడం లేదని విద్యార్థులు తెలిపారు. గ్రంథాలయంలో కాంపిటేటివ్ బుక్స్ కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ కె ఆర్. రజనీ, రెక్టార్ ఎస్ అడ్డయ్య ,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందు విశ్వ విద్యాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com